క్లుప్తంగా

నేడు ప్రభుత్వ విప్ రాక

బొమ్మనహాళ్: ఆంధ్ర సరిహద్దులోని హెచ్చెల్సీ(105వ కిలోమీటర్)రెగ్యులేటర్ వద్ద గురువారం ఉదయం గంగపూజ నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి తెలిపారు. ప్రభుత్వ విప్ కాపురామచంద్రరెడ్డి , ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కాపుభారతి హాజరవుతారన్నారు. ఆయకట్టు రైతులు గంగపూజను విజయవంతం చేయాలని కోరారు.

శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు



బ్రహ్మసముద్రం పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ బి. శ్రీనివాసులు

బ్రహ్మసముద్రం: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను కళ్యాణదుర్గం డీఎస్పీ బి. శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. స్టేషన్‌లో సిబ్బంది పనితీరు, మండలంలో శాంతి భద్రతలను ఎస్‌ఐ పరుశురాముడును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మొహర్రం పండుగ వేడుకల్లో భాగంగా బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో చోటు చేసుకున్న ఘర్షణపై ఆరాతీశారు. ఘర్షణకు గల కారణాలను ప్రత్యేక్ష సాక్షులను అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కలుషిత నీరు సరఫరా



సరఫరా అయిన కలుషిత నీరు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని 9వ వార్డు డీపీఈపీ పాఠశాల సమీపంలో దాదాపు 3 నెలల నుంచి కలుషిత నీరు సరఫరా అవుతోంది. పలుమార్లు ఫిర్యాదు చేసినా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు రామాంజనేయులు, వెంకటేశులు, హనుమంతు, రత్నమ్మ తెలిపారు. ఈ మేరకు బుధవారం కాలనీవాసులు కమిషనర్ దివాకర్‌రెడ్డితోపాటు చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వార్డు ఇన్‌చార్జ్ శివప్ప దృష్టికి తీసుకొచ్చారు. క్యాన్లలో కలుషిత నీరు తీసుకొచ్చి అధికారులకు చూపించారు. స్పందించిన వారు సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఇంజినీరింగ్ విభాగం సిబ్బందిని ఆదేశించారు.

అయ్యప్ప స్వామి ఆలయంలో చోరీ



హుండీ పగలకొట్టిన దృశ్యం

బ్రహ్మసముద్రం: మండలంలోని కన్నేపల్లి గ్రామ సమీపంలో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం దొంగలు హుండీని ఎత్తుకెళ్లారని గ్రామస్తులు తెలిపారు. ఆలయ సమీపంలో దాన్ని ధ్వంసం చేశారని పేర్కొన్నారు. అయితే ఆలయంలో స్వామి వారి నగలు చెక్కు చెదరకుండా ఉన్నాయన్నారు.

పొలంబడితో ఎంతో ఉపయోగం



మాట్లాడుతున్న ఏడీఏ యల్లప్ప

శెట్టూరు: పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ సంచాలకులు (ఏడీఏ) యల్లప్ప అన్నారు. బుధవారం మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ సాగులో యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. 30 మంది రైతులను ఎంపిక 14 రోజుల పాటు రైతులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారుఘేఓ సంధ్యాకుమారి, ఏఈఓ ఆంజినేయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

రాప్తాడురూరల్: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఇటీవల ఎన్నికై న కుమ్మరి ఓబుళపతి తెలిపారు. బుధవారం పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, అర్‌యూపీపీ రాష్ట్ర నాయకుడు సి.ఎర్రిస్వామి, ఉపాధ్యాయుడు మాచెర్ల రాజు, రజక సంఘం నాయకుడు బయన్న తదితరులు ఓబుళపతిని కలిశారు. దుశ్శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. అనంతరం ఓబుళపతి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తనపై ఉంచిన నమ్మకానికి ఎల్లప్పుడూ విశ్వాసపాత్రుడిగా ఉంటానన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలు, పథకాలను పాఠశాలకు, ప్రతి ఉపాధ్యాయుడు, విద్యార్థికి అందేలా పని చేస్తానన్నారు.

అవినీతి, మోసం.. చంద్రబాబు నైజం

- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



20వ వార్డు పైతోటలో సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గంటౌన్: అవినీతి, మోసం చంద్రబాబు నైజమని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి విమర్శించారు. బుధవారం పట్టణంలోని 20వ వార్డు పైతోట ఏరియాలో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, వార్డు కౌన్సిలర్ పైతోట సంజీవప్ప, కమిషనర్ దివాకర్‌రెడ్డి, తహసీల్దార్ మారుతితో కలిసి ఆయన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి కలిగిన లబ్ధిని వివరిస్తూ బుక్‌లెట్లు అందజేశారు. అభివృద్ధి, సంక్షేమం కలకాలం ఉండాలంటే మరోసారి సీఎంగా వైఎస్ జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. 2014 ఎన్నికల్లో 650 మోసపూరిత హామీలతో అధికారం చేపట్టిన చంద్రబాబు మాయం చేసిన మేనిఫెస్టోను ప్రజల ముందు పెట్టి ఓట్లు అడిగే దమ్ము లేక వైఎస్సార్‌సీపీ సంక్షేమ పాలనపై బురదజల్లే కార్యక్రమాలు చేస్తుండడం సిగ్గుచేటన్నారు. అధికార దాహంతో మినీ మేనిఫెస్టో అంటూ మొసలికన్నీరు కారుస్తూ ప్రజలను మభ్యపెట్టే పనిలో ఉన్నట్లు దుయ్యబట్టారు. గతంలో చంద్రబాబు అవినీతి, దోపిడీ, మోసపు పాలన, జన్మభూమి కమిటీలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవని, వలంటీర్లు, సచివాలయ వ్యవస్థతో పైసా లంచం లేకుండా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు చేరవేస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో ప్రభుత్వ పాలనలో చేకూరుతున్న లబ్ధిపై ధనలక్ష్మి హనుమంతప్ప సంతోషం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ప్రజల నుంచి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను విప్ ఆదేశించారు. మున్సిపల్ వైస్ చైర్మన్‌లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, కౌన్సిలర్లు గోవిందరాజులు, డిష్ గోవిందు, ఫక్రుద్దీన్, శ్రీనివాసరెడ్డి, పద్మజ, వార్డు ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివకుమార్, నిజాముద్దీన్, పైతోట రఘు, వైజాగ్ రవి, రిబ్కా, కృష్ణమూర్తి, స్టోర్ సత్తి పాల్గొన్నారు.

నేడు కౌన్సెలింగ్

ఉరవకొండ: ఉరవకొండ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో రెండో విడత ప్రవేశాలకు సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయించుకున్న అభ్యర్థులకు గురువారం కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక గాంధీ చౌక్ వద్ద ఉన్న ఐటీఐ కళాశాలలో ఉదయం 10:30 గంటలకు కౌన్సెలింగ్ ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఎస్‌ఎస్‌సీ మార్కుల జాబితా, టీసీ, స్టడీ, క్యాస్ట్, ఆధార్ కార్డులు తీసుకుని రావాలన్నారు.

9 నుంచి నా భూమి - నాదేశం

కళ్యాణదుర్గం రూరల్: నా భూమి నా దేశం కార్యక్రమాన్ని ఈనెల 9 నుంచి ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీఓ సాల్మన్ తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నా భూమి నాదేశం కార్యక్రమంపై సచివాలయ, పంచాయతీ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రతి సచివాలయ పరిధిలో 75 మొక్కలు నాటాలన్నారు. ప్రతి పంచాయతీ పరిధిలోని శిలాఫలకాలను ఏర్పాటు చేసి అమరులైన స్వాతంత్ర్య సమరయోధులు, పేర్లను శిలాఫలకాలపై నమోదు చేయాలని సూచించారు.

విద్య అన్నింటికీ మూలం



నోట్ పుస్తకాలు అందిస్తున్న దృశ్యం

రాయదుర్గంటౌన్: విద్య అన్నింటికీ మూలమని పద్మశాలియ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అరవ శివప్ప పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని భక్త మార్కండేయస్వామి ఆలయంలో టెన్త్, ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి సహకారంతో నోట్‌పుస్తకాలు, భీమనపల్లి లక్ష్మీదేవి, అవ్వారి శ్రీనివాసులు సహకారంతో ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. సంఘం ధర్మకర్త ముకుంద, ఉపాధ్యక్షుడు సోమా పాండు, ప్రధాన కార్యదర్శి చుంచుల నాగప్ప, నేతలు శ్రీరాముల సిద్దప్ప, పెనుగొండ వెంకటేశులు, హనుమంతు, ప్రచార కార్యదర్శి గురు రాఘవేంద్రప్రసాద్, కోశాధికారి రామచంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం



ఉద్దేహాళ్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

బొమ్మనహాళ్: తల్లి పాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వైద్యాధికారిణులు శ్రీలక్ష్మీ, గీతాభార్గవి అన్నారు. బుధవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఉద్దేహాళ్, శ్రీరంగాపురంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణులు తల్లిపాల విశిష్టత తెలియజేశారు. అంగన్‌వాడీ పిల్లల్లో బరువు, ఎత్తు తక్కువగా ఉన్న వారిని గుర్తించి, వారిపై శ్రద్ధ చూపాలన్నారు. ఆరోగ్య కార్యకర్తలు గోవర్ధన, రమణ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఓబుళమ్మ అన్నారు. మండల పరిధిలోని బోరంపల్లిలో బుధవారం టీహెచ్‌ఆర్ కార్యక్రమంపై అవగాహన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచు శోభారాణి, ఎంపీటీసీ తిప్పమ్మ, వైద్య సిబ్బంది భారతి, అంగన్‌వాడీ కార్యకర్తలు వన్నూరక్క, శకుంతలమ్మ తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష అని వజ్రకరూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ మోనాలిసా, ఎంపీడీఓ విజయలలిత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని 10వ నంబర్ అంగన్వాడీ కేంద్రంలో టేక్ హోం రేషన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు జె.పద్మావతి,హెచ్ పద్మ, వైద్యాధికారి తేజశ్వి, డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వం పెద్దపీట



చిరుధాన్యాల కిట్లను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ, డీఏఓ ఉమామహేశ్వరమ్మ

కూడేరు: ప్రకృతి వ్యవసాయంతోనే జీవరాశుల మనుగడ సాధ్యపడుతుందని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ప్రధానమంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ యోజన పథక కింద ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటలు సాగు చేసే ఎస్సీ రైతులకు 100 శాతం రాయితీ చిరుదాన్యాల కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఏఓ ఉమామహేశ్వరమ్మ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సారయ్య అతిథులుగా విచ్చేశారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రసాయనిక ఎరువులు ఎక్కువగా వాడిన ఆహార ఉత్పత్తులు మానవుని ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయన్నారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటలు సాగు చేసి ఆర్థికంగా బలోపేతం చెందాలని సూచించారు. ఈడీ సారయ్య మాట్లాడుతూ.. ఎస్సీ రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా 1,564 మందికి రూ.10 వేలు విలువ చేసే చిరుదాన్యాల కిట్లు, పరికరాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో 144 మందికి ఇస్తున్నామన్నారు. డీఏఓ ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ.. వేరుశనగకు ప్రత్యామ్నాయంగా చిరుదాన్యాల పంటలను సాగు చేయడానికి రైతులు ఆసక్తి చూపాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణరెడ్డి, మండల అగ్రి అడ్వైజరీ కమిటీ చైర్‌పర్సన్ నిర్మలమ్మ, ఎస్సీ కార్పొరేషన్ ఈఓ శంకరయ్య, ఏడీ రవి, ఎంపీడీఓ ఎంకే బాషా, ఏఓ విజయ కుమార్, ఏపీఎం రాజశేఖర్ పాల్గొన్నారు.

ప్రాణాల మీదికి తెస్తున్న పశుసంచారం!




కణేకల్లు రోడ్డులో సంచరిస్తున్న పశువులు

- రెండు రోజుల క్రితం పట్టణంలోని శాంతినగర్ కు చెందిన ఓ వద్దుడు పాలాపాకెట్ కోసం వచ్చి పశువుల పోట్లాట మధ్య ఇరుక్కున్నాడు. అందులోని ఓ ఎద్దు బలంగా పొడవడంతో వృద్ధుడి కాలు కండరాలు బయటపడ్డాయి. గమనించిన స్థానికులు చికిత్సకోసం హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు.
- ఇటీవల దంపతులిద్దరు స్కూటీపై బజారుకు వెళుతుండగా కణేకల్లు రోడ్డు లో పక్కన నిలబడ్డ పశువులు ఒక్కసారిగా రోడ్డు పైకి పరిగెత్తి వచ్చాయి. దీంతో స్కూటీ అదుపు తప్పి కిందపడ్డారు. వెనుకభాగానున్న మహిళ తలకు బలమైన గాయాలయ్యాయి. ఇలా ఈ రెండు ఘటనలే కాదు తరచూ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నా యజమానులు మాత్రం వాటిని రోడ్లపై అలాగే వదిలేస్తున్నారు.

- రహదారులపై పశువుల తిష్ట
- పట్టించుకోని పశుయజమానులు, అధికారులు
- తరచూ రోడ్డు ప్రమాదాలు

రాయదుర్గం: పట్టణంలోని కణేకల్లు, బళ్లారి, బీటీపీ, వినాయక సర్కిల్, కుగాయల మార్కెట్ వద్ద నిత్యం పదుల సంఖ్యలో పశువుల సంచారం కనిపిస్తోంది. రాత్రిళ్లు కూడా యజమానులు వాటిని వదిలేయడంతో రోడ్లనే ఆవాసంగా మార్చుకుంటున్నాయి. ద్విచక్రవాహనాలు, ఆటోలు, ఇతర వాహనాలతో వెళ్లే ప్రయాణికులకు పశువులు అడ్డుగా వస్తుండడంతో సడన్‌గా బ్రేకులు వేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. పశువుల యజమానులకు మున్సిపల్ అధికారులు పలుమార్లు నోటీసులు జారీచేసినా వారిలో మార్పు కనిపించడం లేదు. బళ్లారి రోడ్డు లోని మార్కండేయస్వామి ఆలయం ముందు రెండు రోజుల క్రితం ఓ పశువు బీభత్సం సృష్టించింది. రోడ్డుపై కాలినడకన వెళ్లే వారందరిపై విరుచుకుపడింది. దాని బారి నుంచి రక్షించుకునేందుకు ప్రజలు పరుగులు పెట్టాల్సి వచ్చింది. పాత టవర్‌క్లాక్ వద్ద నిత్యం వేకువ జామున రోడ్డుపై సంత నిర్వహిస్తారు. ఆ ప్రాంతంలో పడిన వ్యర్థాలను తినేందుకు పశువులు అక్కడే సంచరిస్తుంటాయి. అత్యంత రద్దీ ఏరియా కావడంతో ప్రమాదాలు సర్వసాధారణమైపోయాయి.

నోటీసులిచ్చి తరలిస్తాం



రోడ్ల పైకి పశువులు వదలకుండా యజమానులకు నోటీసులిచ్చాం. ఈ విషయంపై పలుమార్లు హెచ్చరికలు కూడా జారీ చేశాం. అయినా కొందరిలో మార్పు కనిపించడం లేదు. ఆఖరి సారిగా మరోమారు నోటీసులిస్తాం. స్పందించకుంటే పశులన్నింటినీ ఫారెస్ట్‌లోకి తరలించేలా ఉత్తర్వులు జారీచేస్తాం. ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. యజమానులు నిర్లక్ష్యం వీడాలి. ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం మంచి పద్ధతి కాదు.

– దివాకర్‌రెడ్డి, కమిషనర్, రాయదుర్గం

'వైఎస్సార్ సంపూర్ణ పోషణ' మహిళలకు వరం



శెట్టూరు: వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు అందిస్తున్న మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ తిమ్మరాజమ్మ



కంబదూరు: కిట్లను అందజేస్తున్న ప్రజాప్రతినిధులు



గర్భిణులకు పోషకాహార కిట్లను అందిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

గుమ్మఘట్ట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బృహత్ సంకల్పంతో ప్రవేశపెట్టిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం మహిళలకు ఓ వరమని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. సీఎం జగన్ మహిళల పక్షపాతి అన్నారు. అధిక పోషక విలువలతో కూడిన ఆహారాన్ని గర్భిణులు, బాలింతలకు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే 6 నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు బాలామృతం కిట్లను అందిస్తున్నట్లు గుర్తు చేశారు. సీడీపీఓ ప్రభావతమ్మ, సర్పంచ్ విజయలక్ష్మీ, ఎంపీపీ భవాని, జెడ్పీటీసీ సభ్యుడు పీఎస్ మహేష్, ఎంపీటీసీ భీమక్క, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఈఓఆర్డీ సురేశ్‌బాబు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు నాగరత్నమ్మ, ఈశ్వరమ్మ, అంజినమ్మ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. మండలపరిషత్ కార్యాలయంలోని ఎంపీపీ చాంబర్‌లో ఆయన అధికారులతో మాట్లాడారు. గ్రామసచివాలయాలు, ఆర్బీకే కేంద్రాలు, విలేజ్ హెల్త్ కేంద్రాలు, అంగన్‌వాడీ భవనాలు, గడపగడపకూ మన ప్రభుత్వంలో మంజూరైన సీసీ రోడ్లు పనులు పూర్తిచేయాలన్నారు. పనులు పూర్తి చేసిన వెంటనే బిల్లులు చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఎంపీపీ భవాని, మండల ఇంజనీర్ లక్ష్మీనారాయణ, డ్వామా ఏపీడీ జయకుమార్‌బాబు, ఎంపీటీసీ భీమక్క, కాంట్రాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, ఖాజాహుస్సేన్, చిత్రశేఖరప్ప పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మహిళలు రక్తహీనతతో బాధపడకూడదని ప్రభుత్వం సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేస్తోందని సర్పంచ్‌లు యోగేశ్వరరెడ్డి, వన్నూరుస్వామి, కోటేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఉద్దేహాళ్, శ్రీధరఘట్ట, గోవిందవాడ గ్రామాల్లో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు కృష్ణవేణి, నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

కణేకల్లు: వైఎస్సార్ సంపూర్ణ పోషణ బాలింతలు, గర్భిణులకు ఓ వరం లాంటిందని కణేకల్లు జెడ్పీటీసీ సభ్యురాలు డి.పద్మావతి, సీడీపీఓ యల్లమ్మ పేర్కొన్నారు. కణేకల్లుని వివిధ అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం 'వైఎస్సార్ సంపూర్ణ పోషణ' కార్యక్రమాన్ని జెడ్పీ సభ్యురాలు, సీడీపీఓలు ప్రారంభించారు. ఇదిలా ఉండగా గెనిగెర గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మాజీ జెడ్పీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

శెట్టూరు: గర్భిణులకు, బాలింతలకు అంగన్‌వాడీ ద్వారా నాణమైన పౌష్టికాహారం పంపిణీ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మార్కెట్ యార్డు చైర్మన్ తిమ్మరాజమ్మ, సచివాలయ కన్వీనర్ సోమనాథరెడ్డి, తీన్మార్ తిమ్మరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ ద్వారా అందించే టిహెచ్‌ఆర్ కిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: రాష్ట్రంలో గర్భిణులకు , బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని జెడ్పీటీసీ ప్రభావతి అన్నారు. బుధవారం బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమంలో భాగంగా గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. తహసీల్దార్ బాలకిషన్ , ఎంపీడీఓ దాసానాయక్ , వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ

కంబదూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ – టేక్ హోం రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. మండల వ్యాప్తంగా గర్భిణులు, బాలింతలకు పోషకా కిట్లను అందజేశారు. తహసీల్దార్ నయాజ్ అహ్మద్ , వైఎస్సార్‌సీపీ బీసీ, రైతు విభాగాల జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవింద్, నీలి శంకరప్ప, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్, సీడీపీఓ వనజ అక్కమ్మ, డాక్టర్ ఆసియా, సీఎస్‌డీటీ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి: మండల వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందజేశారు. జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామి, ఎంపీపీ కమలమ్మ, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు లక్ష్మిదేవి, సుశీల తదితరులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కూడేరు: వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా అందించే పౌష్టికాహారంతో గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం పెంపొందుతుందని తహసీల్దార్ శేషారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మార్సీ ఆవరణలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో టేక్ హోమ్ రైస్ పంపిణీ నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు కోడిగుడ్లు, బియ్యం, బేడలను పంపిణీ చేశారు. మాతాశిశువు ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందజేస్తోందని తహసీల్దార్ తెలిపారు. సీఎస్‌డీటీ లక్ష్మీదేవి, ఎంఈఓ చంద్రశేఖర్, ఆర్‌ఐ ప్రసన్న కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణ పాల్గొన్నారు.

బొమ్మనహాళ్ (బెళుగుప్ప): మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం-2లో సర్పంచ్ సాలిబాయి ఆధ్వర్యంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణలో భాగంగా టేక్ హోమ్ రేషన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఓబుళేసు మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు కిషోర బాలికల్లో రోగ నిరోధక శక్తిని పెంపొందించేందుకు పోషకాహారం అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆవులెన్న అంగన్‌వాడీ కేంద్రంలో వర్కర్స్ అలివేలమ్మ, అరుణమ్మ స్థానిక నాయకులు, అధికారులతో కలసి పౌష్టికాహార కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సురేఖ, అరుణ, అంగన్‌వాడీ వర్కర్స్ కరిబసమ్మ, చంద్రకళ, నాగమణి, తిలోత్తమ తదితరులు పాల్గొన్నారు.


కర్ణాటక మద్యం స్వాధీనం

బొమ్మనహాళ్: కల్లుహోళ గ్రామానికి చెందిన బోయ నాగరాజు అనే వ్యక్తి బుధవారం బళ్లారి నుంచి కర్ణాటక మద్యం ప్యాకెట్లు తరలిస్తుండగా కల్లుహోళ వారులో పట్టుకున్నట్లు ఎస్‌ఐ శివ తెలిపారు. నిందితుడి నుంచి 192 (90 ఎంఎల్)టెట్రా ప్యాకెట్లును స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు పంపినట్లు పేర్కొన్నారు.

మసీదు నిర్మాణాన్ని ఆపండి

రాయదుర్గం రూరల్: పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో నిబంధనలను అతిక్రమించి చేపట్టిన మసీదు నిర్మాణాన్ని ఆపాలని 8వ వార్డు ప్రజలు, విశ్వహిందూపరిషత్ సభ్యులు తహసీల్దార్‌ను కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 8వ వార్డులో 95 శాతానికి పైగా హిందువులున్నారని, అక్కడ స్థలం కొనుగోలు చేసిన ముస్లింలు తొలుత కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టారన్నారు. దానికి తాము ఎలాంటి అభ్యంతరం చెప్పలేదన్నారు. మిగిలిన స్థలంలో ప్రస్తుతం మసీదు నిర్మాణాన్ని ప్రారంభించారన్నారు. చుట్టుపక్కల హిందువులు ఉన్న ప్రాంతంలో మసీదు నిర్మాణంతో తమకు ఇబ్బందులు కలుగుతాయన్నారు. వీహెచ్‌పీ నాయకులు దేవరెడ్డిపల్లి రాజేష్ , సత్యనారాయణ, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎస్పీని కలసిన డీఎస్పీ



ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దిశ డీఎస్పీ ఆంథోనప్ప

అనంతపురం శ్రీకంఠంసర్కిల్: జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావును దిశ డీఎస్పీ ఆంథోనప్ప బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సీ, ఎస్టీ సెల్ నుంచి దిశకు బదిలీ అయిన ఆయన మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఎస్పీకి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఫిర్యాదులపై తక్షణం స్పందించి సత్వర న్యాయం అందించేందుకు కృషి చేయాలని ఎస్పీ సూచించారు.

ఘర్షణలో ఒకరికి గాయాలు

గార్లదిన్నె: మర్తాడులో బుధవారం ఘర్షణలో ఒకరికి గాయాలయ్యాయి. ఎస్‌ఐ సాగర్ తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన శ్యామ్‌రాజు, జమున, ఆమె భర్త మధు ముగ్గురు భూమి వివాదంలో ఘర్షణకు దిగారు. ఈక్రమంలో జమున, మధు కుమారులతో కలసి శ్యామ్‌రాజుపై కట్టెలతో దాడి చేశారు. రక్తగాయాలైన శ్యామ్ రాజును అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు జమున, మధుపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

ట్యాంకర్లతో నీటి సరఫరా

ఉరవకొండ: పట్టణంలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించేందుకు ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ లలితమ్మ, ఈఓ గౌస్ సాహెబ్, పాలకవర్గ సభ్యులు పట్టణంలోని అన్నీ వార్డులకు బుధవారం ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పీఏబీఆర్, ఎస్ఎస్ ట్యాంకుల్లో నీరు తక్కువగా ఉండటంతో తాగునీటి సమస్య తలెత్తిందన్నారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ఆదేశాలతో ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

కుందుర్పి: మహిళా సంఘాల సభ్యులు ప్రభుత్వ అందించే వివిధ రకాల రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఏపీఎం ఉసేన్, డివిజన్ స్థాయి ఎల్‌సీ కామరాజు పేర్కొన్నారు. బుధవారం స్థానిక వైకేపీ కార్యాలయంలో మహిళా సంఘాల ఆర్థిక పురోగతి, జీవనోపాదులు, కుటీర పరిశ్రమలు తదితర అంశాలపై సిబ్బంది, మహిళా సంఘాలకు అవగాహన కల్పించారు.

ఆదర్శప్రాయుడు 'బళ్లారి రాఘవ'



బళ్లారి రాఘవ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆర్‌డీఓ మధుసూదన్

అనంతపురం అర్బన్: తెలుగు నాటకరంగానికి ఎనలేని సేవలందించిన బళ్లారి రాఘవ చిరస్మరణీయులని ఆర్డీఓ మధుసూదన్ కొనియాడారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో బళ్లారి రాఘవ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ ఆనంద్‌తో కలసి బళ్లారి రాఘవ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆర్‌డీఓ మాట్లాడుతూ.. బళ్లారి రాఘవ బహుముఖ ప్రజ్ఞాశాలి అన్నారు. నాటకరంగం అభివృద్ధికి విశేష సేవలు అందించారన్నారు. నాటక కళతో మహాత్మా గాంధీ వంటి వారినీ మెప్పించారన్నారు. కలెక్టరేట్ ఏఓ శ్రీధర్, డీటీఓ నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.